# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 458 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,శనివారం.06.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


## దిల్లీ ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానోత్సవం. దేశవ్యాప్తంగా 45 మంది టీచర్లకు అవార్డులు. రాష్ట్రపతి ముర్ము ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవం. తెలంగాణ ఉపాధ్యాయురాలు పవిత్రకు జాతీయ అవార్డు. పెన్‌పహాడ్ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న పవిత్ర. తెలంగాణకు చెందిన ప్రొ.గోయల్, వినీత్‌కు అవార్డులు.

## ఖైరతాబాద్ మహా గణపతి దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి





**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

ఖైరతాబాద్ మహాగణపతి పూజాకార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..


## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## శిష్యుల ఉన్నతిలోనే తమ విజయాన్ని చూసుకుంటారు ఉపాధ్యాయులు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

గురువును దైవంతో సమానంగా పూజించే సంస్కృతి మనది. గురుపూజోత్సవం సందర్భంగా టీచర్లందరికీ శుభాకాంక్షలు. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు నైతిక విలువలు కూడా నేర్పాలి. ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం టీచర్ పోస్టులను భర్తీ చేసింది. విధుల్లోకి రాబోతున్న ఉపాధ్యాయులకు అభినందనలు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్.

## నాకు స్వార్థం ఉంది నేను రెండోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నా!రేవంత్ రెడ్డి

### గురుపూజోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
### విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శ
### విద్యాశాఖలో సంస్కరణలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

"నాకు స్వార్థం ఉంది. ఉపాధ్యాయులు బాగా పనిచేస్తే నేను కూడా రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నాను. అలాగని 'నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటాను... మళ్లీ ముఖ్యమంత్రిగా చేయండి' అని నేను అడగడం లేదు. మీతో పాటే నేను కూడా కష్టపడతాను" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం మూతపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. గురుపూజోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్యను అందిస్తామని అందరం ప్రతిజ్ఞ చేద్దామని అన్నారు. ప్రతి సంవత్సరం 200 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపించి అక్కడి విద్యా విధానాన్ని అధ్యయనం చేసేలా ప్రోత్సహిద్దామని ఆయన అన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి అధికారంలోకి రావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణమని వ్యాఖ్యానించారు. నేను కూడా విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు ఎక్కడకు రమ్మంటే అక్కడకు




వస్తానని హామీ ఇచ్చారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని ముఖ్యమంత్రి అన్నారు. చాలాచోట్ల కేజీ టు పీజీ ఉచిత విద్య అందడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే అన్నారు. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో గురుపూజోత్సవం జరిగిందా? అందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల సహకారం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్ల టీచర్ల కంటే ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ అని వ్యాఖ్యానించారు. విద్యాశాఖను తీసుకోవద్దని, ఆ శాఖ వివాదాస్పదం అని తనకు సూచించినా, తానే స్వయంగా ఆ శాఖను తన వద్ద ఉంచుకున్నట్లు చెప్పారు.

## తెలంగాణలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉంటే వాటిల్లో 24 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

కానీ ప్రైవేట్ పాఠశాలలు 11 వేలు ఉంటే వాటిల్లో 34 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు దీనికి కారణం.. అయితే నేను అయ్యి ఉండాలి లేదా మీరు అయ్యి ఉండాలి పిల్లలకు సరైన నమ్మకం కల్పించే పనులు మా ప్రభుత్వం చేయకపోయి అయినా ఉండాలి లేదా అవన్నీ అమలు చేసినా మీ వైపు నుండి ఆలస్యం అయ్యి ఉండాలి – రేవంత్ రెడ్డి









## అమెరికన్లను వణికించే ఫొటో ఇది.. మోదీ, పుతిన్, జిన్ పింగ్ ల ఫొటోపై అమెరికా కామెంటేటర్ వ్యాఖ్య

### నూతన ప్రపంచ వ్యవస్థకు సంకేతమని వెల్లడి
### ట్రంప్ సుంకాల నేపథ్యంలో చైనాకు దగ్గరవుతున్న భారత్
### అమెరికాకు సవాలుగా పుతిన్, జిన్ పింగ్ స్నేహం

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5

చైనాలో ఇటీవల జరిగిన షాంఘై కో ఆపరేషన్ సదస్సుకు సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఫొటో ప్రతీ అమెరికన్ వెన్నులో వణుకుపుట్టించేలా ఉందని అమెరికా రాజకీయ విశ్లేషకుడు వాన్ జోన్స్ పేర్కొన్నారు. ప్రపంచంపై ఆసియా ఆధిపత్యం చెలాయించనుందని చెప్పేందుకు ఇది సంకేతంలా కనిపిస్తోందన్నారు. షాంఘై సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా ప్రెసిడెంట్ జిన్ పింగ్ నవ్వుతూ మాట్లాడుకోవడం మీడియా కెమెరాలు బంధించాయి. ఈ ముగ్గురు నేతలూ నవ్వుతూ చేతిలో చేయి వేసుకుని మాట్లాడుకోవడం అమెరికన్లను వణికించేలా ఉందని వాన్ జోన్స్ వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల బాధిత దేశాధినేతలు ఒకే వేదికపై నవ్వులు పంచుకుని, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న ఫొటోలు పశ్చిమ మీడియా దృష్టిని ఆకర్షించాయి. దీనిపై వాన్ జోన్స్ సీఎన్ఎన్ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. "ఈ రోజును చారిత్రాత్మకంగా, అతిపెద్ద మలుపుగా గుర్తుంచుకుంటాం.. ఎందుకంటే, అమెరికా సుంకాల బాధిత దేశాల్లో మూడు కీలక దేశాల అధినేతలు నవ్వుతూ మాట్లాడుకోవడం వారి మధ్య మైత్రి బలపడుతోందనేందుకు సంకేతం. ఇది అమెరికాకు మంచిది




కాదు. ఈ సమావేశం 'నూతన ప్రపంచ వ్యవస్థ' కు సంకేతం. ఒకప్పుడు ఇలా అమెరికా, చైనా, రష్యా మాత్రమే ఉండేవి. ఇప్పుడు మనం అందులో లేము.. అందరూ మనకు వ్యతిరేకంగా ఉన్నారు" అని ఆయన అన్నారు. పాశ్చాత్య మీడియాలో ఈ ఫొటో సంచలనంగా మారింది. అమెరికా వ్యతిరేక వర్గంగా ముద్రపడిన నాలుగు దేశాలు ఇరాన్, ఉత్తర కొరియా, చైనా, రష్యాల మొదటి సమావేశంగా విశ్లేషకులు అభిప్రాయపడినట్టు వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. 'ఈ ఫొటో జిన్‌పింగ్, పుతిన్ మధ్య ఉన్న స్నేహం అమెరికాను సవాలు చేసేలా ఉంది. సుంకాలతో ట్రంప్ భారత్ ను దూరం చేసుకోగా.. భారత దేశం చైనాకు దగ్గరవుతోంది' అని న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్యానించింది.

## రైతుకు వ్యవసాయంలో వాడే 45 kgల యూరియా బస్తా అసలు ధర రూ 2503/- రైతు చెల్లించే ధర దాదాపుగా - రూ.267/-



**ఢిల్లీ /హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

బిజెపికేంద్ర ప్రభుత్వం భరించే సబ్సిడీ – రు రూ. 2236/– 50 కేజీల DAP బస్తా అసలు ధర – రూ 3771/– రైతు చెల్లించే ధర దాదాపుగా – రూ. 1311/ – బిజెపి కేంద్ర ప్రభుత్వం భరించే సబ్సిడీ – రూ. 2422/– ఒక పంటకు ఒక ఎకరానికి దాదాపుగా 2 యూరియా , 2DAP బస్తాలు అవసరం పడ్తయి.. కేంద్రం సబ్సిడీ – రూ. 9316/– ఒక సంవత్సరానికి రెండు పంటలకు 4 యూరియా , 4 DAP బస్తాలు అక్కర పడతాయి. కేంద్రం సబ్సిడీ – రూ. 18632/– ఏడాదికి ప్రతి రైతుకి రూ. 6000/– కిసాన్ సమ్మాన్ నిధి. మొత్తం ఒక ఎకరానికి – రూ. 24632/– బిజెపి సర్కార్ రైతు సర్కార్. రైతు సంక్షేమమే దేశ సంక్షేమం ు దేశ సంక్షేమమే బిజెపి లక్ష్యం.

## కేసులకు తగినంతగా న్యాయమూర్తులు ఉండటం అవసరం.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. చాలా కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం అవుతాయి. ఆలోచనా విధానం మార్చాలి ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్.

## వర్కూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు. నిర్మాణానికి ముగ్గు వేసిన అధికారులు.



నివాస్ న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్.నియోజకవర్గం.మాగనూర్ మండలం వర్కూర్.గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఈరోజు వర్కూర్.గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు వేయడం జరిగింది ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిరుపేద కుటుంబనికి గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొనుటకు 10 మంది లబ్ధిదారులకు.ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసింది అందులో భాగంగా ఈరోజు నూతన ఇంటిని నిర్మించుకొనుటకు పదిమంది లబ్ధిదారులు ముగ్గువేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు నరసింహ, రాము, రవి, మొగులప్ప, ఎంపీడీఓ శ్రీనివాస్ సార్ , గ్రామపంచాయతీ సెక్రటరీ నరసింహారెడ్డి సారు మాజీ వైస్ ఎంపీపీ తిప్పయ్య, మాజీ ఉపసర్పంచ్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గుడెబల్లూర్ సమీపంలో. చేపల.వ్యాన్ను ఢీ కొన్న లారీ.రోడ్డుపై చేపల వర్షం



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట.జిల్లా మక్తల్ నియోజకవర్గం. కృష్ణా మండలం గుడెబల్లూర్ సమీపంలోని హైవే 167పై రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి రాయచూరు వెళ్తున్న చేపల వ్యాన్ను బళ్లారి నుంచి కలకత్తా వెళ్తున్న లారీ శుక్రవారం ఢీకొట్టింది. వ్యాన్ బోల్తాపడి లోపలి డ్రైవర్ కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. వ్యాన్ రోడ్డుకు అడ్డంగా పడటంతో చేపలన్నీ రహదారిపైనే ఉన్నాయి.

## ప్రధానమంత్రి తో విద్య ఐటీ శాఖ మంత్రి భేటీ మర్యాదపూర్వకంగా



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

ప్రధాని నరేంద్ర మోడీతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు, రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాం, ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మీ సహకారం, మార్గదర్శనం కావాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా మీ సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం, మీ నేతృత్వంలో వికసిత్ భారత్ - 2047లో భాగస్వాములం అవుతామని అన్నారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీజీకి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న ప్రధానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను మంత్రి లోకేష్ వివరించారు. ప్రధాని మోడీ స్పందిస్తూ... రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్ ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేష్ బహుకరించారు.

## ప్రధాని మోదీని కలిసిన తర్వాత మంత్రి నారా లోకేష్ ట్వీట్.



**ఢిల్లీ/ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

జీఎస్టీ సంస్కరణలపై మోదీకి కృతజ్ఞతలు తెలిపాను. సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు ధన్యవాదాలు. కూటమి పాలనలో అభివృద్ధి కొనసాగుతోంది. మరింత సహకారం అందించాలని మోదీని కోరా. ఏపీ అభివృద్ధికి సహకరిస్తామని మోదీ హామీ ఇచ్చారు మంత్రి నారా లోకేష్

## చిట్యాల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాని ప్రారంభించిన ఏ రవికుమార్

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండలంలోని చిట్యాల గ్రామంలో గ్రామపంచాయతీ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చిట్యాల గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%a% శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు ఏ. రవికుమార్

వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



మక్తల్ నియోజకవర్గం మక్తల్ మండలంలోని చిట్యాల గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో మక్తల్ మండలం చిట్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది, రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం లో గ్రామ పరిసర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా50మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా25 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, చిట్యాల గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాలైన పసుపుల, పంచదేవ్ పాడు, కర్నే%a% ఎర్సన్ పల్లె ఇతర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న రీతిలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సూచన మేరకు వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే మక్తల్ ,కృష్ణ%a% మాగనూర్ మండలాల్లోని వివిధ గ్రామాల వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాది సంఖ్యలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి దాదాపు కొన్ని వందల మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు కళ్ల అద్దాలు%a% మందులు అందజేయడం జరిగిందని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు తెలిపారు. కంటి చూపు సమస్యలతో చాలా ఇబ్బందులకు గురయ్యే వారమని, కనీసం తమ అవసరాలు సైతం చేసుకోలేక ఇతరులపై ఆధారపడే స్థితిలో ఉన్న తమకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి తమకు కంటి చూపు పూర్వపు స్థితిలో తీసుకువచ్చి తమ కంటి సమస్యలను దూరం చేసిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి మరియు శ్రీహరన్న సేవాసమితి సభ్యులకు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి నియోజక వర్గంలో ఎక్కడ కూడా కంటి సమస్యలు ఉన్నవారు లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటిచూపు అందించాలన్నదే తమ ధ్యేయమని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు చెబుతున్నారు. కార్యక్రమంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్, మహమ్మద్ హుస్సాముద్దీన్ , మహమ్మద్ అఫ్రోజ్ , నరసింహ, వీరితోపాటు మక్తల్ మండలం చిట్యాల గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమత్ పాషా, అశోక్ లయన్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు ప్రమోద్, సత్యం గౌడ్, ఖాజా మైనుద్దీన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా శాఖ మంత్రిని కలిసిన రాష్ట్ర స్పోర్ట్స్ మినిస్టర్ వాకిటి శ్రీహరి

### క్రీడల్లో తెలంగాణకు పెద్దపీట వేయాలని వినతి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. జాతీయ క్రీడా శాఖ మంత్రి మాన్ సుఖ్ మాండవీయను తెలంగాణ రాష్ట్ర క్రీడా యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి శుక్రవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడలలో తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ , ఇతర సదుపాయాలు కల్పించాలని కోరారు. ఖేలో ఇండియా ఎనిమిదో ఎడిషన్లో భాగంగా రాష్ట్రంలో స్టేడియాలు, ఇతర క్రీడలకు సంబంధించిన అన్ని సదుపాయాలకు నిధులు తగినంతగా కేటాయించాలని కోరారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన క్రీడా పాలసీ తీసుకొచ్చామని, ఇందులో భాగంగా వచ్చే పదేళ్లకు సంబంధించి రాష్ట్రంలో క్రీడాకారులను ఒలింపిక్స్ స్థాయికి తగినట్టు తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ నుంచి ఎంతోమంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటి దేశానికి అనేక పతకాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి క్రీడా పరంగా సాధ్యమైనంతగా సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి తెలిపినట్లు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు. కేంద్రక్రీడా శాఖ మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## సీఎం చంద్రబాబు, విఐపిల ప్రయాణానికి వాడే చాపర్ మార్పు

**గతంలో వినియోగిస్తున్న దాని స్థానంలో మరో కంపెనీ చాపర్‌ను అద్దెకు తీసుకున్న ప్రభుత్వం**

**ఇప్పటివరకు వినియోగిస్తున్న హెలీకాప్టర్‌లో తరుచూ సాంకేతిక లోపాలు**

**ప్రస్తుతమున్న ఛాపర్‌లో ప్రయాణం సురక్షితం కాదని తేల్చిన భద్రతా వర్గాలు**

**కొత్తగా అద్దెకు తీసుకున్న చాపర్‌తో దూర ప్రయాణాలు సాధ్యం - తగ్గనున్న సీఎం, ప్రముఖుల ప్రయాణ వ్యయం**

**సిఎం చంద్రబాబు కోసం కొత్త హెలికాఫ్టర్ కొన్నారన్న తప్పుడు ప్రచారాన్ని ఖండించిన ప్రభుత్వం**


**ఫేక్ ప్రచారంపై కేసులు కూడా నమోదు చేసే ఆలోచనలో ప్రభుత్వం**

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినియోగిస్తున్న హెలీకాప్టర్‌ను మార్చారు. తరుచూ సాంకేతిక లోపాలు తలెత్తుతుండడంతో గతంలో వినియోగించిన చాపర్ స్థానంలో మరో హెలీకాప్టర్ అద్దెకు తీసుకున్నారు. బెల్ కంపెనీకి చెందిన హెలీకాప్టర్‌ను సీఎం సహా వీవీఐపీల కోసం అద్దె ప్రాతిపదికన ఇన్నాళ్లూ ప్రభుత్వం వినియోగించింది. ఇటీవల కాలంలో ఈ ఛాపర్‌కు టెక్నికల్ సమస్యలు తలెత్తాయి. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఓసారి.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పర్యటనలో మరోసారి హెలికాప్టరులో సాంకేతిక సమస్యలు వచ్చాయి. తిరుపతి నుంచి కృష్ణపట్నం పోర్టుకు పీయూష్ గోయల్ ఆ హెలీకాప్టరులో వెళ్లాల్సి ఉండగా.. సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ఆనాడు ఆయన పర్యటనను రద్దు చేసుకున్నారు. ఇది జరిగి చాలా రోజులు అవుతోంది. అప్పట్లోనే ఈ హెలికాప్టర్ స్థానంలో వేరే హెలికాప్టర్ వినియోగించాలనే.. లేకుంటే భద్రతాపరమైన ఇబ్బందులు వస్తాయనే చర్చ జరిగింది. అయితే ఇటీవల కాలంలో మరికొన్ని సందర్భాల్లో ఇదే తరహా సాంకేతిక సమస్య తలెత్తడంతో పాటు, టేకాఫ్‌కు ఎక్కువ సమయం తీసుకోవడం వంటి ఇబ్బందులు బెల్ కంపెనీ హెలికాప్టరులో వచ్చాయి. దీంతో సీఎం సహా.. వివిధ వీవీఐపీల పర్యటనకు వినియోగిస్తున్న హెలికాప్టర్‌ను కొనసాగించ వచ్చా..? లేదా..? అనే అంశంపై సీఎం భద్రతా పరంగా పరిశీలించారు. బెల్ కంపెనీ హెలీకాప్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత వేరే హెలికాప్టరును వినియోగించాలని భద్రతా వర్గాలు సూచించాయి. ఈ మేరకు ఇప్పటి వరకు వినియోగిస్తున్న హెలికాప్టర్ స్థానంలో మరో హెలికాప్టరును ప్రభుత్వం అద్దెకు తీసుకున్నారు. బయట తప్పుడు ప్రచారం చేస్తున్నట్లుగా ఎక్కడా కొత్త చాపర్ కొనుగోలు చేయలేదు. అద్దెకు తీసుకునే హెలికాప్టర్ మార్చారు.

భారీగా తగ్గనున్న ప్రయాణ వ్యయం

ఇప్పటి వరకు హెలికాప్టర్ వినియోగానికి ప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతుందో.. ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన వేరే చాపర్‌కు కూడా దాదాపుగా అంతే ఖర్చు కానున్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పుడు అద్దెకు తీసుకుని వినియోగిస్తున్న చాపర్ గతంలో వాడిన దానికంటే కొంచెం అధునాతనమైనది. దీనిలో నేరుగా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి అయినా ప్రయాణం చేయవచ్చు... భద్రత పరంగా కూడా గత హెలికాప్టర్ కంటే కొంచెం మెరుగైనది. గతంలో విజయవాడ నుంచి సుదూర ప్రాంతాలకు,



చిట్టచివరి జిల్లాలకు వెళ్లాలంటే...కొంత దూరం విమానం, తరువాత హెలికాప్టర్ వాడే వాళ్లు. దీని వల్ల అదనంగా ఖర్చు అవ్వడంతో పాటు ఎక్కువ సమయం పట్టేది. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి విమానంలో ముందుగా విశాఖ లేదా తిరుపతి లేదా కడప, కర్నూలు వెళ్లడం...అక్కడ నుంచి హెలికాప్టర్ లో జిల్లాలకు, నియోజకవర్గాలకు వెళ్లాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు వాడే హెలికాప్టర్ ద్వారా అమరావతి నుంచి నేరుగా అటు శ్రీకాకుళం, ఇటు చిత్తూరు వరకు ప్రయాణం చేయవచ్చు. దీని వల్ల ప్రభుత్వ కాన్వాయ్ లు, ఫ్లైట్ ఖర్చులు తగ్గుతాయి. ఓవరాల్ టూర్ ఖర్చులో 70 శాతం మేర ఆదా అయ్యే అవకాశం ఉంది. నేరుగా ఎక్కడ మీటింగ్ ఉంటే అక్కడికే సిఎం అమరావతి నుంచి వెళ్లే అవకాశం ఉండడం వల్ల సమయం కూడా కలిసి వస్తుంది. భద్రత కలిగి ఉండటం, ఖర్చు తగ్గడంతో పాటు ఇతర అన్ని అంశాలను పరిశీలించి ఈ హెలికాప్టర్ ను అద్దెకు తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెపుతున్నాయి. వీటిన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి వరకు వినియోగిస్తున్న హెలీకాప్టర్ స్థానంలో ఎయిర్ బస్ హెచ్ 160 ఛాపర్ ను ప్రభుత్వం ముఖ్యమంత్రి, ఇతర విఐపిల పర్యటనల కోసం వినియోగిస్తోంది. కొత్త హెలికాప్టర్ కొనుగోలు చేశారనే ఫేక్ ప్రచారాన్ని ప్రభుత్వ వర్గాలు కొట్టేశాయి. ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తూ కుట్రపూరితంగా ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

## మహిళలు ఆర్టీసీ బస్సుల్లో సీట్ల కోసం పంచాయతీ పెటుకోవడం జుటు జటు పటుకొని కొటుకోవడం చూసాం.





**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

కానీ మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో యూరియా బస్తాల కోసం 2 మహిళలు జుట్లు జుట్లు పట్టుకొని పొట్టు..పొట్టుగా కొట్టుకున్నారు ప్రధాన రహదారిపై పొర్లాడుతూ కొట్టుకోవడం అందర్నీ విస్మయపరిచింది. చుట్టుపక్కల వారు ఆపుతున్నా ఆగకుండా కొట్టుకున్నారు. చివరకు ఇద్దరు వ్యక్తులు ధైర్యం చేసి ఆ ఇద్దరు మహిళలను బలవంతంగా ఆపారు. మహబూబాబాద్ పట్టణం లోని వివేకానంద సెంటర్ లో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ముందు మహిళలు , పురుషులు ఆధార్ కార్డు జిరాక్స్ లు పట్టు కొని పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ఒకరికొకరు నెట్టుకోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. ఈ సమయంలోనే ఇద్దరు మహిళలు తీవ్రంగా కొట్టుకున్నారు. ఈ దృశ్యాలు వాట్సప్ లో వైరల్ గా మారాయి

## తెలంగాణ ఆడబిడ్డలకు రేవంతన్న కానుకగా ఇందిరమ్మ చీరలు పంపిణీ.

హైద్రాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5 తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళకు రెండు ఇందిరమ్మ చీరలు అందించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలా నాసిరకం చీరలు కాకుండా ఒక్కొక్కటి 800 విలువ గల రెండు నాణ్యమైనచీరలు అందించనున్న ప్రజాప్రభుత్వం. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరలపంపిణీ.. ఈ పథకం ద్వారా 6000 మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి,తెలంగాణ చేనేత రంగాన్నికాపాడుతున్న రేవంతన్న సర్కార్.పండుగ పూటఆడబిడ్డల కండ్లల్లో సంతోషం నింపుతున్న ప్రజాప్రభుత్వం.





# ఈ నెల 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్ ఈ నెల 18 నుంచి ఏపీ శాసనసభ శాసన మండలి సమావేశాలు ప్రారంభం ఈ నెల 18 ఉదయం 9 గంటలకు శాసన సభ ప్రారంభం ఉదయం 10 గంటలకు శాసన మండలి సమావేశాలు.

# మాగనూర్ లో ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్.**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండల కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు. తరగతి గదుల్లో దేశ భవితను తీర్చిదిద్దే మార్గదర్శకులు సమాజాన్ని, జ్ఞానాన్ని పంచుతున్న గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశరు భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్" సర్వేపల్లి. రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మాగనూరు మండలంలోని వివిధ పాఠశాలల12 మంది ఉపాధ్యాయులందరికీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తమ అవార్డు గ్రహీతలు మాగనూరు మండలంలోని ఉపాధ్యాయులుగా ఎంపిక చేయనైనది అట్టి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అవార్డుతో పాటు సర్టిఫికెట్ మెమొంటో అందజేయమైనది. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కృష్ణ - మాగనూరు మండలాల ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు ఎం ఆర్ సి ఎమ్మెస్ బృందం స్వప్న సి .నరసింహా.కే కృష్ణ పాల్గొన్నారు.

# 'జగన్తో పాటు జైలు కెళ్లేందుకు సిద్ధంగా ఉండండి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని విమర్శించేందుకు సజ్జల రామకృష్ణారెడ్డికి ఏం అధికారం ఉందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ధైర్యం ఉంటే వైసీపీ ఎమ్మెల్యేలతో మాట్లాడించాలన్నారు. మాజీ సీఎం జగన్తోపాటు జైలుకు వెళ్లేందుకు సజ్జల కూడా సిద్ధంగా ఉండాలన్నారు. వైసీపీ హయాంలో చాలా దోచుకున్నారని, రైతులకు ధాన్యం బకాయిలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. విమర్శలకు తాము బెదిరిపోమన్నారు.

# అరుణ శ్రీ కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

తాడేపల్లి రూరల్ (గుంటూరు) :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయిని ఈ పూరి అరుణశ్రీ ఎంపికయ్యారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డును అరుణశ్రీ అందుకున్నారు. ఆమెకు అవార్డు రావడం పట్ల చిర్రావూరు గ్రామంలోని పలువురు పెద్దలు తమ గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ శ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తాడేపల్లి మండలంలోని మొదటి స్థానంలో విద్యార్థిని విద్యార్థులను తీర్చేదిద్దటం, ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందడం తమ గ్రామానికి గర్వకారణము అని చిర్రావూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు అన్నారు. ఈ సందర్భంగా చిర్రావూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయిని ఈ పూరి అరుణశ్రీ తమకు శుభాకాంక్షలు తెలిపిన తోటి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు , అధికారులకు , గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# బ్రహ్మకుమారి ఈశ్వరియ విద్యాలయం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**నివాస్ న్యూస్ చుంచు పల్లి**

అజ్ఞానమని చీకటిని తొలగించి జ్ఞానం అనే వెలుగును అందించేది ఉపాధ్యాయ వృత్తి. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే గురుతర బాధ్యత మీపై ఉందని, మీరిచ్చే సలహాలు, సూచనలు, మీరు చూపే ప్రత్యేక శ్రద్ధ విద్యా శాఖ బలోపేతానికి ఉపకరిస్తుందని కొత్తగూడెం డి ఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో నమ్మకముతో బడులకు పంపిస్తారని, అక్కడున్న టీచర్స్, సిబ్బంది వారిని తమ సొంత పిల్లల వలె కంటికి రెప్పలా కాపాడుతూ చూసుకోవాలని అన్నారు. శుక్రవారం నాడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విద్యాలయం బాబుకాంప్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజం పట్ల బాధ్యతగా బ్రతికేలా కాకుండా చెడు అలవాట్లు కు దూరంగా ఉండేలా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల.

విద్యార్థుల మేధా సంపత్తిని పదును పెడుతూ అంతర్లీన ప్రతిభను మేలుకొలుపుతూ తిరిగి లేని శక్తులగా ప్రతి ఒక్కరిని తయారు చేసేది ఉపాధ్యాయులే. జ్ఞానాన్ని అందించి వాళ్ల ఉన్నతమైన స్థానాలకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ బ్రహ్మకుమారి సమాజం గుర్తించి సన్మానించడం అభినందనీయమని డీఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆర్ వెంకటేశ్వర్లు ,ఎస్ ఐ. రవి, ఎంఈఓ లు జింకిలాల్,బాలాజీ బి కే మహేశ్వరి,శాస్త్రి,సురేష్, శ్యామ్,ఋషి, అంజలి ముఖేష్, ప్రియాంక మమత, లక్ష్మీ , భానుమతి మోతిలాల్, రాంబాయి, తదితరులు పాల్గొన్నారు

# ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనం ఏర్పాట్లపై పోలీసుల ప్రెస్‌మీట్.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్5**

వినాయక నిమజ్జనం కోసం నెల ముందు నుంచే ఏర్పాట్లు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం. రేపు ఉదయం 6 గంటలకు ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం ప్రారంభం. రేపు మధ్యాహ్నం 2 గంటలకు ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం పూర్తయ్యే అవకాశం. నిమజ్జన కార్యక్రమంలో 10 లక్షల మంది భక్తులు పాల్గొనే అవకాశం. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు : సీపీ జోయల్ డేవిస్.

# భార్యకు అధిక ఆదాయం ఉంటే భరణం ఇవ్వక్కర్లేదు మద్రాస్ హైకోర్టు



**మద్రాస్/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

చెన్నైకి చెందిన వైద్య దంపతుల కేసులో మద్రాసు హైకోర్టు కీలక తీర్పును ఇచ్చింది. భార్యకు ఆదాయం అధికంగా ఉంటే భర్త భరణం ఇవ్వాల్సిన అవసరం లేదని హైకోర్టు పేర్కొంది. విచారణలో భార్యకు అధికంగా ఆస్తులు, ఆదాయం ఉన్నాయని తేలింది. దాంతో భార్యకు నెలకు రూ.30 వేలు భరణం ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. కుమారుడి చదువుకు డబ్బులు ఇచ్చే విషయంలో న్యాయస్థానం జోక్యం చేసుకోదని వెల్లడించింది.

# మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే గురుతర బాధ్యత గురువులదే: ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఐఏఎస్

**నివాస్ న్యూస్ భద్రాచలం**



ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, గిరిజన విద్యార్థినీ విద్యార్థులను మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే గురుతర బాధ్యత మీపై ఉందని, మీరిచ్చే సలహాలు, సూచనలు, మీ యొక్క ప్రత్యేక శ్రద్ధ గిరిజన విద్యాలయాల బలోపేతానికి ఉపకరిస్తుందని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గిరిజన భవన్లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలో పిఓ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యకు సంబంధించిన అంశాలను కవిత రూపంలో తెలియజేశారు. విద్యార్థుల ఊహలకు ఊపిరిలుదుతూ ఉన్నత స్థానాలను చేరేలా వారిని ఉత్సాహపరిచే ఉపాధ్యాయులందరికీ విద్యార్థులకు గుణ గుణాలు గుర్తిస్తూ గుణాత్మకమైన విద్య వైపు గురిపెడుతూ గమ్యాన్ని చేరేలా గతి శక్తినిచ్చే గురువులందరికీ విద్యార్థుల సాధక బాధలు తెలుసుకుంటూనే సమాజం పట్ల బాధ్యతగా బ్రతికేలా తీర్చిదిద్దే బోధకులు అందరికీ అధ్యాయాలను అభ్యంతరాలను అర్థవంతంగా పరీక్షల్లో ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులు అయ్యేలా ఉపకరించే అధ్యాపకులు అందరికీ ఆచరణాత్మక అంశాలను అచ్చులు పడేలా అందిస్తూ అడిగాడు అండగా ఉండే ఆచార్యులు అందరికీ సగటు మనిషి జీవిత సారాన్ని తమ విషయ పరిజ్ఞానంతో సానబెట్టి సారవంతంగా సముచితంగా చేసే సార్లు అందరికీ విద్యార్థుల మేధా సంపత్తిని పదును పెడుతూ అంతర్లీన ప్రతిభను మేలుకొలుపుతూ తిరిగి లేని శక్తుల ప్రతి ఒక్కరిని తయారు చేసే మేడం లందరికీ తమపై తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని తప్పునట్లు వారి తనయులను తిరిగి లేని శక్తిగా టీచర్లు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ నా వంశం అమ్మమ్మ తాతయ్య,తన తల్లిదండ్రులు ఇరువురు ఉపాధ్యాయులేనని, మా సొంత అక్క లెక్చరర్ మరియు నాసాధర్మచారిని ఉపాధ్యాయురాలేనని పూర్తిగా ఉపాధ్యాయ వృత్తిపై చిన్ననాటి నుంచే తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు. గతంలో ట్రైనింగ్ పిరియడ్ సమయంలో విద్య, వైద్యంపై పరిశీలన చేయడం జరిగిందని, తాను జాయింట్ కలెక్టర్ గా ఉన్న సమయంలో పలుచోట్ల విద్యా ప్రగతికి సంబంధించి ప్రయోగాలు కూడా చేశానని తెలిపారు. ఐటీడీఏ పీవో గా పని చేస్తే, అనేక అంశాలు తెలుసుకునే అవకాశం ఉందని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, జిపిఎస్ పాఠశాలల్లో గురుకుల కాలేజీలను కలిపి 35వేల మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని, గిరిజన విద్య బలోపేతం కావడానికి మీ అందరి సహకారంతోటే ఏ ప్రోగ్రాం చేసిన అది మీ ద్వారానే పోవాలి అది తప్పనిసరిగా పిల్లలకు అందే విధంగా ఉద్దీపకం ప్రవేశపెట్టడం జరిగిందని దాని ద్వారా మంచి రిజల్ట్స్ వచ్చాయని,ప్రాథమిక విద్యలో పునాది గట్టిగా పడితేనే అది హై స్కూల్ లెవెల్లో గాని పై చదువులో కూడా తీసుకెళ్లేది ప్రైమరీ ఎడ్యుకేషన్ కాబట్టి అది మనం బాగు చేసుకుంటే మనకు మంచి రిజల్ట్ వస్తాయని ఉద్దేశంతో క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పిస్తే మన పిల్లలకు కూడా మంచిగా ఉంటుందని అన్నారు. హై స్కూల్ లెవెల్ లో చదివే విద్యార్థులకు విద్య అనేది బలోపేతం అవుతుందని అది దృష్టిలో పెట్టుకొని ఇటువంటి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో నమ్మకముతో బడులకు పంపిస్తారని, అక్కడున్న టీచర్స్, సిబ్బంది వారిని తమ సొంత పిల్లల వలె కంటికి రెప్పలా కాపాడుతూ చూసుకోవాలని అన్నారు.

సమాజంలో మనం అందరితో అనగా ఇంజనీర్స్, డాక్టర్స్ అవసరం పడ్డప్పుడే మనము వారితో కనెక్ట్ అవుతారని,పుట్టిన ప్రతి ఒక్క బాబు గాని పాప గాని మెజార్టీ భాగము వాళ్ళ యవ్వనం వాళ్ళ పరిస్థితి ఏదైనా ఉందంటే అది విద్యాశాఖ మాత్రమే అని, పిల్లలు ఏమీ తెలియని పసిపిల్లలను తల్లిదండ్రులు ఎక్కడి నుంచో తీసుకువచ్చి మన పాఠశాలల్లో చేర్పిస్తారని వారికి విద్యాబుద్ధులు నేర్పించి ఎవరెస్టు శిఖరం ఎక్కించే స్థాయికి వాళ్ళకు జ్ఞానాన్ని అందించి వాళ్ల ఉన్నతమైన స్థానాలకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ మరి ఒకసారి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 116 ఇన్స్టిట్యూషన్లకు మెడికల్ కిట్లు అందించారు.

ఆశ్రమ పాఠశాలలు,

పదవ తరగతి నూటికి నూరు శాతం పరీక్షా ఫలితాలు సాధించిన ఆయా పాఠశాలల హెడ్మాస్టర్ లను, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉత్తమ టీచర్లుగా ఎంపికైన వారికి పురస్కారాలు అందజేశారు. అదేవిధంగా టీచర్స్ డే సందర్భంగా ఉద్దీపకం టు రూపకల్పనలో సహాయ సహకారాలు వార్టీన్లకు ప్రత్యేకంగా పురస్కారాలను అందజేశారు. బిఈడి కళాశాల మరియు డి ఈ డి కళాశాలలో 100% ర్యాంకులు సాధించినందుకు లెక్చరర్లకు మెమొంటో శాలువాలతో సత్కరించారు.

అనంతరం ప్రాజెక్ట్ అధికారి మరియు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఏసీఎంవోలు ఏటిడిఓ లకు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమేష్, రాములు, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, జి సి డి వో అలివేలు మంగతాయారు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది, పీఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జ్వరంతో చికిత్స పొందుతున్న ముంజాల బిక్షపతి గౌడ్‌ను పలువురు నేతల పరామర్శ






ములుగు జిల్లా ప్రతినిధి, నివాస్ న్యూస్ – సెప్టెంబర్ 5:ములుగు జిల్లా గౌడ జేఏసీ అధ్యక్షులు, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ ప్రస్తుతం ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో వైరల్ జ్వరానికి చికిత్స పొందుతున్నారు. ఆయన అనారోగ్యం విషయం తెలిసిన వెంటనే పలువురు సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్నేహితులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మోకుదెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి గౌడ్, మానవ హక్కుల వేదిక భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కర్ణాటకపు సమ్మయ్య, సింగరేణి ఉద్యోగుల సంఘం మరియు మానవ హక్కుల వేదిక జిల్లా కమిటీ సభ్యులు చంద్రగిరి శంకర్ గార్లు ప్రత్యేకంగా ఆయనను కలుసుకొని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆసుపత్రి వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఇది సాధారణ జ్వరమే అని తేల్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని స్పష్టం చేశారు.

# 160 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

అమరావతి :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 160 మందిని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా రాష్ట్రప్రభుత్వం ఎంపిక చేసింది. పాఠశాల విద్యలో 78 మందిని, ఇంటర్మీడియట్ విద్యలో 26 మందిని, డిగ్రీ విద్యలో 18 మందిని, యూనివర్సిటీల నుంచి 32 మందిని, ఇంజనీరింగ్, ఫార్మా కళాశాలల నుంచి ఆరుగురిని ఎంపిక చేశారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను పాఠశాల, ఉన్నత విద్యాశాఖల కార్యదర్శి కోన శశిధర్ గురువారం విడుదల



చేశారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం శుక్రవారం విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుంది. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవార్డులను అందజేయనున్నారు.

# అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక పోస్టు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

- మోదీ, పుతిన్, జిన్‌పింగ్ ఫోటోను ట్రూత్‌లో పోస్టు చేసిన ట్రంప్
- భారత్‌కు దూరమయ్యామంటూ ట్రూత్‌లో పోస్టు చేసిన ట్రంప్
- భారత్‌తో పాటు రష్యాకూ దూరమయ్యామంటూ ట్రంప్ పోస్టు
- భారత్, రష్యా.. చైనాకు దగ్గరైనట్లు మాకు తెలుస్తోంది
- ఆ ముగ్గురు నేతలకూ మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా : ట్రంప్

# విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్ ముఖ్యమంత్రి చంద్రబాబు




**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

శుక్రవారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుందన్నారు సీఎం. ఈజ్ ఆఫ్ జస్టిస్ ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ–ఫైలింగ్, మొబైల్ అప్‌డేట్స్ లాంటి సాంకేతికతను అమలు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు.

# నేడు అల్లూరి జిల్లా అరకు వ్యాలీకి డిప్యూటీ సీఎం పవన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

మాడగడలో ఆదివాసీ సంప్రదాయ ఉత్సవ కార్యక్రమం.బలి పొరోబ్ లో పాల్గొననున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.

# ఏపీలో విద్యావ్యవస్థ పతనం దిశగా వెళ్తోంది-సజ్జల



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

మా హయాంలో అత్యధిక సమీక్షలు విద్యారంగంపైనే జరిపాం విద్యార్థుల భవిష్యత్ బాగుండాలని జగన్ కోరుకున్నారు మెడికల్ కాలేజీలనూ ఉన్నతంగా తీర్చిదిద్దాం–సజ్జల మెడికల్ కాలేజీలను నిర్వహించలేని ప్రభుత్వం ఎందుకు కార్పొరేట్ చేతుల్లోకి విద్య, వైద్యం వెళ్లిపోతే పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడతాయి–సజ్జల

# గురువులు సమాజ నిర్దేశకులు

గుంటూరు : విద్యార్థులను అత్యున్నత స్థానాలను అధిరోహించేలా తీర్చదిద్దగల మహోన్నతమైన వారు విద్యనేర్పించే గురువులని జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ్వంలో హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, నగర కమిషనర్ పి.శ్రీనివాసులు, ఎమ్మెల్యే గల్లా మాధవి, రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చెర్మన్ మన్నవ మోహన కృష్ణ, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయరు సజీలా, డిఇఒ రేణుక తదితరులు పాల్గొన్నారు. ముందుగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# గిరిజన కుటుంబాలకు ఉచిత సిలిండర్ మంత్రి నాదెండ్ల



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

గిరిజనులకు మంత్రి నాదెండ్ల మనోహర్ శుభవార్త చెప్పారు. దీపం–2 పథకం కింద 14.2 కిలోల గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్లు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. దీని వల్ల 16 జిల్లాల్లోని 23,912 గిరిజన కుటుంబాలు లబ్ధి పొందుతాయని పేర్కొన్నారు. దీనికోసం ప్రభుత్వంపై రూ.5.54 కోట్ల భారం పడుతుందని తెలిపారు. కాగా, గిరిజన ప్రాంతాల్లోని కుటుంబాలు 5 కేజీల ఎల్పీజీ సిలిండర్లు వినియోగిస్తుండటంతో వారు ఉచిత సిలిండర్ ప్రయోజనాలు అందుకోలేకపోతున్నారు.


# గణేశ్ నిమజ్జనం.. అర్ధరాత్రి ఒంటి గంట వరకు మెట్రో సర్వీసులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

గణేశ్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో శుభవార్త చెప్పింది.


# నల్లగొండ జిల్లాలోని పోక్సో కోర్టు సంచలన తీర్పు




**నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 22 ఏళ్ల జైలు శిక్ష విధించిన కోర్టు రూ.35 వేల జరిమానాతో పాటు బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశం మరో రెండు సెక్షన్ల కింద నిందితుడికి మరో 2 సంవత్సరాల శిక్ష విధిస్తూ తీర్పునిచ్చిన కోర్టు 2018లో చండూర్ పీఎస్ పరిధిలోని ధోనిపాములలో.. బాలికపై నిందితుడు అత్యాచారం.

# దృష్టిలోపం దివ్యాంగ విద్యార్థులకు భవిష్యత్ అడ్డు కాకూడదు



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

School Education – Intermediate Education - Extension of equal educational opportunities to visually impaired students who desire to pursue Intermediate Course (Science Streams) in the State of Andhra Pradesh on par with General Students – Implementation from the Academic Year 2025-26 onwards – Orders – Issued.

SCHOOL EDUCATION (EXAMS) DEPARTMENT

G.O.RT.No. 278 — Dated: 04-09-2025

**Read the following**:-

1. G.O.Ms.No.12, Education (IE-A2), Department, Dated:04.03.2022.
2. Act No.49 of 2016, dated:27-12-2016 of the Rights of Person with Disabilities ACT, 2016.
3. Rc.No.CBSE/COORD/112233/2019, dt:12th April2019 issued by CBSE
4. Lr. Rc.No. Nil, Dt: 30.07.2025 received from the Vision for Inclusive of Empowerment and Welfare for persons with Disabilities (Regd.No.174/2021), Anantapur.
5. From the Secretary, Board of Intermediate Education, e-file withComputer No.2939085.

****

**ORDER**:-

In continuation of the orders issued in G.O. Ms. No. 12, School Education (IE–A2) Department, dated: 04.03.2022 and the circumstances stated by the Secretary, Board of Intermediate Education in the reference 5th read above, Government after careful examination of the matter hereby permitted the visually impaired students to pursue Intermediate Courses in Science Streams (Physics, Chemistry, Biology and Mathematics etc.) in the State of Andhra Pradesh on par with General Students, with effect from the Academic Year 2025–26 onwards, in pursuance of the provisions of the Rights of Persons with Disabilities Act, 2016.

2. For the subjects where practical examinations are prescribed, the following evaluation mechanism shall be adopted in respect of visually impaired students:

A. A separate question paper containing Multiple Choice Questions (MCQs) based on the practical component shall be provided in lieu of practical examinations without any visual input.
B. This provision shall apply to Physics, Chemistry, and Biology subjects.

3. The Secretary, Board of Intermediate Education, Tadepalli, shall take necessary action in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

KONA SASIDHAR I A S
SECRETARYTO GOVERNMENT

To
The Secretary, Board of Intermediate Education, Tadepalli, Guntur District
Copy to:-
The Commissioner of Intermediate Education, Tadepalli, Guntur District.
SF/SCs (2952265).
// FORWARDED::BY ORDER //

SECTION OFFICER

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

కొద్దిరోజుల క్రితం దృష్టిలోపం విద్యార్థులు నన్ను కలిసి తమకు సైన్స్ కోర్సుల్లో అవకాశం కల్పించాల్సిందిగా కోరారు. దృష్టిలోపం దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డు కాకూడదని, వారికి మిగిలిన విద్యార్థులతో సమానంగా అవకాశాలు కల్పించాలని అధికారులకు చెప్పాను. దృష్టి లోపం గల దివ్యాంగులకు ఇంటర్మీడియట్ లో ఎంపీసీ, బైపిసి కోర్సులు చదవడానికి అవకాశం కల్పిస్తూ కళాశాల విద్యాశాఖ ఈరోజు జీఓ ఆర్ టి నెం. 278 జారీ చేసింది. మంత్రి నారా లోకేష్

# జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు






**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**

జీలుగుమిల్లి మండల కేంద్రం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే మొదటగా డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని సమాజానికి మార్గదర్శకులుగా, భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశకులుగా అభివర్ణించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేస్తూ ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు అందించే నిస్వార్థ సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ "విద్య అనేది ఒక దీపంలాంటిది, ఆ దీపాన్ని వెలిగించే వాడు ఉపాధ్యాయుడు. విద్య లేకుండా సమాజం ముందుకు సాగలేదు,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అప్రతిమం" అని అన్నారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై తన ప్రాధాన్యతను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎం.ఈ.వోలు శ్రీనివాస్, బుచ్చియ్య, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కూటమి నాయకులు గుడెల్లి లక్ష్మణరావు, పద్ధం వెంకటకృష్ణ, జయవరపు శ్రీరామ్ మూర్తి, పిన్నమనేని మధు, కోలా మధు, పిన్నమనేని సతీష్, చామన శేఖర్, కొట్టె శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేదికపై విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఆకట్టుకున్నాయి.

# సొంత పార్టీ పెడితే.. కవిత ప్రభావం ఎంత?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5**



బీఆర్ఎస్ పార్టీతో కవిత రుణం తీరిపోవడంతో.. వాట్ నెక్స్ట్ అన్న ప్రశ్న ఎక్కువగా తెలంగాణ రాజకీయాల్లో వినిపిస్తోంది. ఆమె సొంత రాజకీయ పార్టీ పెట్టుకోవడానికి కొంత కాలంగా కసరత్తు చేస్తున్నారు. క్యాడర్ ను తయారు చేసుకుంటున్నారు. ఈ ప్రక్రియలో మరింత దూకుడుగా వ్యవహరించి.. స్థానిక ఎన్నికల తర్వాత అయినా ఆమె సొంత పార్టీ పెట్టుకునే అవకాశం ఉంది. సొంత పార్టీ పెట్టుకుంటే కవిత ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై ఇప్పటికే పలు రకాలుగా విశ్లేషణలు ప్రారంభమయ్యాయి.

కేటీఆర్ కన్నా బెటర్ నాయకత్వ లక్షణాలు

కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ఓ రేంజ్ కు తీసుకెళ్లిన తరవాతనే కవిత రాజకీయాల్లోకి వచ్చారు. తెలంగాణ ప్రజల్ని సాంస్కృతికంగా ఏకం చేసే బాధ్యతల్ని ఆమెకు ఇచ్చారు. తెలంగాణ జాగృతి పేరుతో ఆమె ..తనకు వచ్చిన అవకాశాన్ని బాగా వినియోగించుకున్నారు. మహిళలలో ఫాలోయింగ్ తెచ్చుకున్నారు. బతుకమ్మ ఉత్సవాలతో పేరు తెచ్చుకున్నారు. రాజకీయాలోనూ బీఆర్ఎస్ తరపున ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చక్రం తిప్పారు. పరిస్థితి బాగున్నప్పుడు ఆమె గీసిన గీత నిజామాబాద్‌లో ఒక్క నేత దాటేవారు కాదు. కేటీఆర్ తో పోలిస్తే.. నాయకత్వ లక్షణాలు బెటరేనని బీఆర్ఎస్ నాయకులే చెప్పుకుంటారు.

సొంత పార్టీ పెట్టుకుంటే కాస్త ప్రభావం చూపించడం ఖాయం

కవిత సొంత పార్టీ పెట్టుకుంటే దున్నేస్తారని ఎవరూ అనుకోవడం లేదు. ఆమె కూడా అలా అనుకుంటారని భావించడం లేదు. కానీ రాజకీయంగా ప్రభావం చూపించాడనికి రాష్ట్రం మొత్తం దున్నేయాల్సిన అవసరం లేదు. ఏదైనా ఓ పార్టీ గెలుపోటముల్ని ప్రభావితం చేయగలిగే బలం తెచ్చుకుంటే చాలు గేమ్ ఛేంజర్ కావొచ్చు. భారత రాష్ట్ర సమితి బీజేపీలో విలీనం అయితే.. తెలంగాణ పార్టీగా.. కవిత పార్టీనే ఉంటుంది. ఒక వేళ విలీనం కాకపోతే.. బీఆర్ఎస్ ఓటు బ్యాంకులో మూడు, నాలుగు శాతం అయినా సొంతం చేసుకుంటుంది. ఈ మాత్రం చాలు బీఆర్ఎస్ ను ఓడించడానికి.

ఎంత ఎటాక్ చేస్తే బీఆర్ఎస్‌కు అంత నష్టం


కవితపై బీఆర్ఎస్ ఒక్క సారిగా దాడి పెంచింది. మాజీ జాగృతి నాయకులను రంగంలోకి దింపి.. జాగృతి మాదేనని చెప్పించడం ప్రారంభించారు. పార్టీ నేతలంతా విమర్శలు చేస్తున్నారు. అయితే ఇలా టార్గెట్ చేయడం.. కవితను బలపరుస్తుంది. కవితకు కావాల్సింది కూడా అదే. అందుకే తనపై బీఆర్ఎస్ వైపు నుంచి మరింత ఎక్కువ దాడి జరిగేలా ఆమె ముందు ముందు రాజకీయాలు చేసే అవకాశం ఉంది. కవిత.. సొంత పార్టీతో.. తిరుగులేని విజయాలు సాధిస్తారని అనుకోలేరు కానీ తన టార్గెట్ ను మాత్రం ఆమె అందుకోగలరు.

# గ్రామాల్లోకి పాలనాధికారులు..నేడు (సెప్టెంబర్ 5న) 5 వేల మంది జీపీవోలకు నియామక పత్రాలు

## ఐదేండ్ల తర్వాత గ్రామాల్లోకి అధికారులు

## 2020లో వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసిన గత ప్రభుత్వం

**హైదరాబాద్ నివాస్ న్యూస్**




సెప్టెంబర్ 5 ఐదేండ్ల తర్వాత గ్రామాల్లో పాలనాధికారులు అడుగు పెట్టనున్నారు. ఈ మేరకు 5,000 మంది గ్రామ పాలన అధికారులకు (జీపీఓలకు) సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం హైటెక్స్‌లో నియామక పత్రాలు అందజేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2020లో రద్దు చేసిన వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థల తర్వాత గ్రామాల్లో అధికార వ్యవస్థ లేకుండా పోయింది. రాష్ట్రంలో మొత్తం 10,954 గ్రామాలు ఉన్నాయి. ఇందులో ఇటీవల జీపీవో నియామకం కోసం గతంలో వీఆర్వో, వీఆర్ఏలుగా పనిచేసిన వారికి రెండుసార్లు పరీక్ష పెట్టగా.. అందులో దాదాపు 5 వేల మంది అర్హత సాధించారు. ఇక, మిగిలిన సగం మంది డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన నియమించుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఆ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు రెవెన్యూలోనే పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, ఇతర అర్హత ఉన్న సిబ్బందిని ఇన్‌చార్జి జీపీవోలుగా ఆయా గ్రామాలకు పంపాలని చూస్తున్నది. గత ప్రభుత్వం 2020 అక్టోబర్‌లో దాదాపు 22 వేల మందికి పైగా వీఆర్వో, వీఆర్ఏలను 37 శాఖల్లోని వివిధ పోస్టుల్లో సర్దుబాటు చేసింది. అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలకు అవసరమైన ఎంక్వైరీని ఈ అధికారులతోనే చేయించేలా జాబ్ చార్ట్‌ను ప్రభుత్వం రెడీ చేసింది. దీంతో పాటు గ్రామానికొక అధికారి ఉంటే క్యాస్ట్, ఇన్ కం వంటి సర్టిఫికెట్లతో పాటు పంచనామా, భూముల రికార్డులు (మ్యానువల్ పహాణీలు), ప్రభుత్వ భూములు, చెరువులు, నీటి వనరులు, చెట్ల పరిరక్షణ సహా భూ సంబంధిత వ్యవహారాల్లో విచారణ కొత్తగా నియమించనున్న అధికారులకు అప్పగించనుంది. ల్యాండ్ సర్వే సంబంధిత పనుల్లో సహాయం చేయడం, ప్రభుత్వ పథకాలకు అర్హుల గుర్తింపు, భూ సర్వేకు హెల్పర్‌గా ఉండడం, విపత్తులు, ఇతర అత్యవసర సేవల్లో తోడ్పాటు వంటి బాధ్యతలతో పాటు సాధారణ పరిపాలన శాఖకూ సహాయం చేసేలా డ్యూటీ చార్ట్ రూపొందిస్తున్నారు.

61 ఏండ్లు దాటిన వీఆర్ఏల వారసుల ఎదురుచూపులు..

రాష్ట్రంలో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశాక 61 ఏండ్లు దాటిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలిస్తామని ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చింది. అయితే, ఈ హామీ ఇంకా నెరవేరలేదు. రాష్ట్రంలో సుమారు 3,797 మంది వీఆర్ఏలు 61 ఏండ్లకు పైబడిన వారు ఉన్నారు. ఈ వీఆర్ఏలు ఉద్యోగం నుంచి విరమణ పొందిన తర్వాత, వారి వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కానీ, ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. వీఆర్ఏలు ఉద్యోగం నుంచి తప్పుకోవడంతో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. వారసులకు ఉద్యోగ నియామక ప్రక్రియలో జాప్యం కారణంగా చాలా మంది ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.

# ఎమ్మెల్యేలు కోరుకుంటే మళ్లీ రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి టీపీసీసీ చీఫ్




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5

వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలకు వెళతామన్న మహేశ్ కుమార్ గౌడ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళుతున్నామన్న టీపీసీసీ చీఫ్ సీబీఐలో కొంత లొసుగులు ఉన్న మాట వాస్తవమేనని వ్యాఖ్య వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే ముందుకు సాగుతామని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళుతున్నామని తెలిపారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, క్రమశిక్షణ విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసులో సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా జరగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సీబీఐలో కొన్ని లోపాలున్న మాట వాస్తవమేనని ఆయన అన్నారు.

# డీఎస్సీ అంటే చంద్రబాబు చంద్రబాబు అంటే డీఎస్సీ



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5

ఇప్పుడు ఉన్న ఉపాధ్యాయుల్లో దాదాపు 80 శాతం మంది చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వేసిన డీఎస్సీలో ఎంపికైన వారే. 13 డీఎస్సీల ద్వారా 1.80 లక్షల మంది టీచర్లను చంద్రబాబే నియమించారు. మెగా డీఎస్సీ ఫైల్ మీదే చంద్రబాబు తొలి సంతకం పెట్టారు. డీఎస్సీ నిర్వహించడం ఎంతటి ఛాలెంజో అందరికీ తెలుసు.కానీ సీఎం డైరెక్షన్లో మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియామకం సమర్థవంతంగా నిర్వహించాం. 70 కేసులు పడ్డాయి... కానీ డీఎస్సీ మాత్రం ఆగలేదు.

# నెల తరవాత.. దేవుడి హుండీ సొమ్మును తిరిగి అక్కడే ఉంచిన దొంగలు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5

అనంతపురం జిల్లాలో ఈ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. నెల క్రితం ఆలయంలోని హుండీని ఎత్తుకెళ్లిన దొంగలు.. అందులోని డబ్బును తిరిగి తెచ్చి అక్కడే పెట్టి వెళ్లారు. బుక్కరాయసముద్రం దగ్గర చెరువు కట్ట వద్ద వున్న ముసలమ్మ ఆలయం లో హుండీ ని ఎట్టుకెళ్లిన దొంగలు. హుండీలోని డబ్బు తో పాటు, దొంగలు ఒక లేఖ కూడా అక్కడ వదిలి వెళ్లారు. హుండీ లోని 1,86, 486 రూపాయల డబ్బు ను గుడిలో పెట్టారు డబ్బులు దొంగలించిన తర్వాత తమ పిల్లల ఆరోగ్యం బాగాలేదని అందుకే డబ్బును తిరిగి గుడిలో పెడుతున్నామని లేఖ లో పేర్కొన్న దొంగలు

# గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5

భద్రాచలంలో ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం దగ్గర గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పచ్చదనంతో భద్రాచలం నియోజకవర్గం నిండుగా ఉండాలని ఉద్దేశంతో గ్రీన్ భద్రాద్రి వారు మొక్కలు నాటడం అభినందనీయం. భద్రాద్రి నిత్యం పచ్చదనం గా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి స్టాప్ మరియు మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఇట్లు ప్రోగ్రామ్ ఇన్చార్జి ఎండి నవాబ్

# దళిత – బహుజన ఐక్యతే

## నిజమైన ప్రజాస్వామ్య రాజ్యాధికారం

## అగ్రకుల ఆధిపత్యం - పెట్టుబడిదారి పాలన చట్టం

## చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5:

దేశం స్వతంత్రం అయినా 78 ఏళ్లు గడిచాయి. పార్టీలు మారినా పాలన మాత్రం మారలేదు.

కాంగ్రెస్, తెలుగుదేశం, టీఆర్ఎస్ – ఇవన్నీ అధికారంలోకి వచ్చాయి, కానీ పాలనలో మాత్రం అవినీతి, బంధుప్రీతి, కుటుంబాధిపత్యం, కుల–మత ఆధిపత్యం కొనసాగుతూనే ఉన్నాయి.

ప్రజల ఓట్లు – మారని విధానాలు

ప్రజలు ఒక పార్టీకి వ్యతిరేకంగా మరో పార్టీని గెలిపించారు.

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తెలుగుదేశం.

తెలుగుదేశానికి వ్యతిరేకంగా కాంగ్రెస్.

తిరిగి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా టీఆర్ఎస్.

ఇప్పుడు టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్.

కానీ ప్రజల జీవితం మాత్రం దోపిడీ నుంచి బయటపడలేదు.

ప్రగతిశీల శక్తుల వైఫల్యం

కమ్యూనిస్టులు, ఉద్యమకారులు ప్రత్యామ్నాయాన్ని చూపించాలనుకున్నారు. కానీ ప్రజల్ని సంఘటితం చేయడంలో, కొత్త దారిని చూపడంలో విఫలమయ్యారు.

శ్రీశ్రీ – వేమన – కళోజి స్ఫూర్తి

వేమన అన్నాడు: "జాతి పెద్దదా మనుష్యుడు పెద్దదా?" – ఈ ప్రశ్న మనసుకు తాకాలి.

శ్రీశ్రీ రాశాడు: "మహాప్రస్థానం" – శ్రమజీవులే భవిష్యత్తు అని.

కళోజి పిలిచాడు: "నాకొద్దీ నాకొద్దీ అన్నా, నీవు నాకొద్దీ అవ్వాలి రా" – అంటే సమానత్వమే జీవన మార్గం.

చుంచు కుమార్ పిలుపు – ప్రజాధర్మ పార్టీ ప్రత్యామ్నాయం

ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ మాట్లాడుతూ



"అంబేద్కర్ మనకు ఓటు ఇచ్చింది నోటు కోసం కాదు, రాజ్యాధికారం కోసం" అని గుర్తు చేశారు.

రేపటి తెలంగాణలో రావలసింది దళిత – బహుజన రాజ్యం అని స్పష్టం చేశారు.

కులమత భేదాలు లేకుండా, పేద – బీద – శ్రామిక వర్గాల ఐక్యంతో కొత్త సమాజం నిర్మించాలన్నారు.

సమాజానికి పిలుపు

మేధావులు, విద్యార్థులు, అధ్యాపకులు, జర్నలిస్టులు అందరూ ప్రజా రాజకీయ వేదికలో భాగస్వాములు కావాలి.

ఒకే వేదిక – ప్రజాధర్మ పార్టీ ద్వారా దళిత – బహుజనుల కల నిజం కావాలి.

ఇక్కడ సమానత్వం, న్యాయం, శుభ్రతత్వం, సమ పాలు అందరికీ లభించేలా కొత్త వ్యవస్థ రావాలి.

సంక్షేపం ఇప్పుడు మార్పు సమయం వచ్చింది. దళిత – బహుజన ఐక్యతే నిజమైన ప్రజాస్వామ్య రాజ్యాధికారం. ప్రజలు ఏకమైతే, ఈ స్వప్నం త్వరలోనే నిజమవుతుంది.

# జీరో జీఎస్టీ కావాల్సిందే చుంచు కుమార్ డిమాండ్

హైదరాబాద్ ప్రతినిధి, నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5:

"దేశంలో పేదలు, మధ్యతరగతి ప్రజలు నిజంగా ఊపిరి పీల్చాలంటే ఐదు లక్షల లోపు ఆదాయం ఉన్న ప్రతి కుటుంబానికి జీరో జీఎస్టీ అమలు చేయాలి. ప్రతి కుటుంబ యజమానికి ఆధార్‌లాగే స్మార్ట్ కార్డు ఇచ్చి, ఆ కార్డు ఆధారంగా నిత్యావసర వస్తువులన్నింటికీ జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలి" అని ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ డిమాండ్ చేశారు.

డిమాండ్ ముఖ్యాంశాలు

ప్రతి గృహానికి ఆధార్ లింక్డ్ స్మార్ట్ కార్డు ఇవ్వాలి.

ఐదు లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న కుటుంబాలు బియ్యం, నూనె, పప్పు, ఇల్లు కట్టే సామాగ్రి, అవసర సేవలన్నింటిని జీరో జీఎస్టీ తో పొందాలి.

దీని కోసం కేంద్రం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి సరైన విధానాన్ని రూపొందించాలి.

ఎందుకు జీరో జీఎస్టీ అవసరం?

నిత్యావసరాలపై జీఎస్టీ భారం పేద, మధ్యతరగతి ప్రజలకే ఎక్కువగా పడుతుంది.

ఆదాయం పెరుగకపోతే జీవన భారం తట్టుకోవడం కష్టమవుతుంది.

"కడుపు నింపినప్పుడే అభివృద్ధి అర్థం వస్తుంది" అని సుంచు కుమార్ స్పష్టం చేశారు.

జీరో జీఎస్టీతో లక్షలాది కుటుంబాలకు తక్షణ ఉపశమనం లభిస్తుందని, స్థానిక వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

అమలు చేయడం ఎలా?

ఆదాయ సర్టిఫికేట్/పన్ను రసీదుల ఆధారంగా కుటుంబాల గుర్తింపు.

కేంద్రం, రాష్ట్రం, పౌర సంఘాలు, ఆర్థిక నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటుచేయాలి.

ఆదాయం తక్కువవారికి ఉపశమనం ఇవ్వాలంటే, లగ్జరీ వస్తువులపై ఎక్కువ పన్ను విధించాలి.

రాజకీయ పిలుపు:

తెలంగాణ కేంద్ర మంత్రులు, బీజేపీ రాష్ట్ర నాయకులు



వెంటనే స్పందించి కేంద్రంపై ఒత్తిడి తేవాలి అని ఆయన డిమాండ్ చేశారు.

విద్యార్థులు, మేధావులు, ప్రజాసంఘాలు కూడా ఈ అంశాన్ని కేంద్రానికి ప్రశ్నించాలి.

"పేదలపై నిజమైన ప్రేమ ఉందా? లేక కేవలం కపట హామీలా?" అని సవాల్ విసిరారు.

వేమన శైలిలో భావం:

"పేదవాడి కన్నీటి చుక్కలోనే నిజమైన ధర్మం
జీరో జీఎస్టీలోనే సామాన్యుడి ఊపిరి." – చుంచు కుమార్

జీరో జీఎస్టీ డిమాండ్ కేవలం రాజకీయ వాక్యమే కాదు, సామాజిక – ఆర్థిక సంస్కరణ.

ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే కేంద్రం దీనిపై వెంటనే నిర్ణయం తీసుకోవాలి.

ఇది అమలైతే లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాల్లో వెలుగులు వెలిగే అవకాశం ఉంది.

# బాత్రూమ్స్ శుభ్రంగా ఉంచండి పెషేంట్లను కాపాడండి

## సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ కు సలహా ఇచ్చిన జగ్గారెడ్డి

## మెడికల్ కాలేజీ, జనరల్ ఆసుపత్రిని పది రోజులకోసారి ప్రైవేట్ గా పరిశీలించాలని జగ్గారెడ్డికి సూచించిన మంత్రి దామోదర్

## అందుతున్న సదుపాయాలు, ఇంకా అవసరాలు, లోపాలు ఈ అన్ని అంశాల గురించి రిపోర్ట్ ఇవ్వాలని సూచన





సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5

నలభై ఏళ్ల క్రితం సంగారెడ్డి సూపరింటెండెంట్ గా పని చేసిన బల్బీర్ సింగ్ ప్రతి రోజూ టాయిలెట్స్ పరిశీలించాకే రోగుల వద్దకు వెళ్ళేవారని చెప్పిన జగ్గారెడ్డి ఇదే పద్ధతి ఇప్పుడూ పాటిస్తే రోగులకు ఇన్ఫెక్షన్స్ రావని ప్రస్తుత సూపరింటెండెంట్ కు సూచించిన జగ్గారెడ్డి పది రోజులకోసారి మెడికల్ కాలేజీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ గా పరిశీలన చేసి, తనకు రిపోర్ట్ ఇవ్వాలని జగ్గారెడ్డి కి సూచించిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ నూతన భవనాలు, హాస్టల్ బిల్డింగ్స్, క్రిటికల్ కేర్ యూనిట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా క్రిటికల్ కేర్ యూనిట్ ని పరిశీలించి, సూపరింటెండెంట్, డాక్టర్స్ తో మాట్లాడిన జగ్గారెడ్డి 40 ఏళ్ల క్రితం బల్బీర్ సింగ్ యాదవ్ అని సూపరింటెండెంట్ ఎంతో నిబద్ధతతో పని చేసే వారని గుర్తు చేశారు. ఆయన ప్రతి రోజూ హాస్పటల్ కి రాగానే ముందుగా టాయిలెట్స్ ని పరిశీలించే వారని చెప్పారు. ఆ తర్వాతే రోగులను పరీక్షించేందుకు వెళ్లేవారని వివరించారు. ఆసుపత్రిలో టాయిలెట్స్ శుభ్రంగా ఉండడంవల్ల రోగులు వారి సహాయకులకు చరిత్ర ఇన్ఫెక్షన్స్ సోకకుండా జాగ్రత్తలు తీసుకునే వారన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓపీ అయిపోయేదాకా, వార్డుల్లోనే తిరిగేవారన్నారు. ఆ తర్వాతే తన ఆఫీసుకి వెళ్లేవారని తెలిపారు. ఇప్పుడు కూడా ఇదే పద్ధతిని పాటిస్తే రోగులకు ప్రయోజనం దక్కుతుందని సూపరింటెండెంట్ తో పాటు డాక్టర్లకు సూచించిన జగ్గారెడ్డి. గతంలో సూపరింటెండెంట్ గా పని చేసిన అనిల్ కుమార్ అలాగే చేసే వారిని ఈ సందర్భంగా డాక్టర్లు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. డాక్టర్ అనిల్ కుమార్ ను బాత్రూం సూపరింటెండెంట్ అని పిలుస్తుంటామని సరదాగా జగ్గారెడ్డికి వివరించారు. బల్బీర్ సింగ్ సుపరిండెంట్ గా ఉన్న సమయం లో ఎన్నో క్రిటికల్ కేసుల ను హైదరాబాద్ పంపకుండా ఇక్కడే ట్రీట్మెంట్ చేసేవాడని జగ్గారెడ్డి గుర్తు చేసుకున్నారు గతం లో ఒక వ్యక్తి పై జరిగిన మర్డర్ అటెంప్ట్ లో సదరు వ్యక్తి పేగులు మొత్తం బయటికి వచ్చిన సందర్భం లో నా ప్రోద్భలం తో డాక్టర్ బల్బిర్ సింగ్ నేతృత్వంలో ఆపరేషన్ చేసి తనను బతికించిన విషయాన్ని డాక్టర్ల తో జగ్గారెడ్డి గుర్తు చేసుకున్నారు. ఏదైనా క్రిటికల్ కేసులు ఉన్నప్పుడు సదరు పేషంట్ల బంధువులు గొడవ చేస్తారని డాక్టర్లు చికిత్స చేయడానికి భయపడేవారని, ఆ సమయంలో తనకు సంబంధించిన వ్యక్తులను డాక్టర్ల కు రక్షణ గా ఉంచేవాడినని జగ్గారెడ్డి గుర్తు చేసుకున్నారు పది రోజులకోసారి మెడికల్ కాలేజీతో పాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ప్రైవేటుగా పరిశీలన చేసి, తనకు రిపోర్ట్ ఇవ్వాలని జగ్గారెడ్డిని కోరిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. మెడికల్ కాలేజీ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందుతున్న సేవలు, ఇంకా అవసరమైన సదుపాయాలు, లోపాలు, తదితర అంశాల గురించి తనకు సమాచారం ఇవ్వాలన్నారు. మెడికల్ కాలేజీ బిల్డింగ్స్, క్రిటికల్ కేర్ యూనిట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా.. అందరినీ పలకరిస్తూ, సమస్యలు అడిగి తెలుసుకున్న జగ్గారెడ్డి.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ లలో ఏర్పాట్ల పరిశీలన

అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్5 రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం నగరంలోని అనంతపురం – బెంగుళూరు జాతీయ రహదారిలో టాటా మోటార్స్ ఎదురుగానున్న స్థలంలో ఏర్పాటు చేస్తున్న రెండు హెలిప్యాడ్ లలో ఏర్పాట్లను ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా మ్యాప్ ద్వారా హెలిప్యాడ్ లలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకుని వారు పలు సూచనలు జారీచేశారు. హెలిప్యాడ్ లలో చుట్టూ



రేకుల షెడ్స్ తొలగించాలి.. ఇంకొక లేయర్ మట్టి వేసి రోల్ చేసి ఎక్కువ వాటరింగ్ చేయాలని సూచించారు. శనివారం పూర్తిస్థాయిలో పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఈఈ రాజగోపాల్, డిఈ కాటమయ్య, తహసిల్దార్ హరికుమార్, మండల సర్వేయర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# గురువుల మహత్త్వం

## సమాజ నిర్మాణానికి మూలస్తంభాలు



హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5:

గురువు అంటే ఎవరు?

గురువు అనేది కేవలం పాఠ్యాంశం బోధించే వ్యక్తి కాదు. ఆయన:

జ్ఞానదాత – శాస్త్రం, సాహిత్యం, సాంకేతిక పరిజ్ఞానం అందించే వాడు.

విలువల శిల్పి – నిజాయితీ, కర్తవ్యపరత్వం, కరుణ వంటి విలువలు నేర్పే వాడు.

జీవన మార్గదర్శి – విద్యార్థిని సమాజపరుడిగా, దేశపరుడిగా తీర్చిదిద్దే వాడు.

అందుకే "ప్రధాని నుండి ఆఫీస్ అటెండర్ వరకు అందరూ ఒక గురువు శిష్యులే" అన్న వాక్యం శాశ్వత సత్యంగా నిలుస్తుంది.

గురువుల పాత్ర ౦ సమాజానికి ఆదర్శం

జ్ఞానం ౦ విలువలు: పుస్తకాల జ్ఞానం తోపాటు జీవన గుణాలను అందించడం.

సామాజిక మార్గదర్శకత్వం: తల్లిదండ్రులు, సమాజంతో కలసి విద్యార్థులను సరైన దారిలో నడిపించడం.

ప్రేరణా వనరులు: "పిడికిలిలో బలం – కలంలో జ్ఞానం – మనసులో ధర్మం" అనే సూత్రాన్ని నాటడం.

సంకల్ప బలం: విద్యార్థిలో లక్ష్యం, క్రమశిక్షణ, ధైర్యాన్ని పెంపొందించడం.

గురువులు లేకపోతే సమాజం

చీకటి గుహలాంటి సమాజం.

విలువలు లేని, దారితప్పిన యువత.

అజ్ఞానం, వ్యసనాలు పెరిగిన భవిష్యత్తు.

అందుకే గురువుల స్థానాన్ని "జీవిత శిల్పులు" అని పిలుస్తారు.

మతగ్రంథాల ప్రేరణ

భగవద్గీత – ధర్మం, ధైర్యం, జ్ఞానం బోధిస్తుంది.

బైబిల్ – ప్రేమ, క్షమ, సేవా భావం నేర్పిస్తుంది.

ఖురాన్ – క్రమశిక్షణ, సమానత్వం, సహనం పాఠాలు అందిస్తుంది.

వేర్వేరు రూపాలు అయినా మౌలికంగా మానవతా మార్గదర్శక గ్రంథాలే.

సినిమాలు, కథలు – ప్రేరణా శక్తి

ప్రేరణాత్మక సినిమాలు, కథలు ఒక యువకుడి జీవితాన్ని మార్చగల శక్తిని కలిగి ఉంటాయి. ఆధ్యాత్మిక–ప్రేరణాత్మక కథలు విద్యార్థులలో ధైర్యం, లక్ష్యం, విలువలపట్ల విశ్వాసం పెంచుతాయి.

శంకుస్థాపన బచ్చలు (Foundation Pillar)

1. గురువు – విలువలతో కూడిన జ్ఞానం.
2. తల్లిదండ్రులు – ప్రేమతో కూడిన పట్టుదల.
3. విద్యార్థి – క్రమశిక్షణ, లక్ష్యం.
4. గ్రంథాలు – వివేకానికి మార్గదర్శనం.
5. పాఠశాల/కళాశాల – సురక్షిత వాతావరణం.
6. సమాజం – సహకారం, మార్గదర్శనం.
7. ప్రభుత్వం/వ్యవస్థ – స్పష్టమైన నియమాలు, అమలు.
8. మీడియా – ప్రేరణాత్మక కథల ప్రచారం.

త్రిమంత్రం ౦ విద్యార్థికి మార్గదర్శకం

పిడికిలిలో బలం – ధైర్యం, కష్టపడే నైజం.

కలంలో జ్ఞానం – అభ్యాసం, పఠనం, సృజన.

మనసులో ధర్మం – నిజాయితీ, కరుణ, నిస్వార్థత.

అమలు చర్యలు (30/60/90–రోజుల ప్రణాళిక)

30 రోజులు: తల్లిదండ్రి – గురువు సమావేశాలు, చదవు క్లబ్బులు.

60 రోజులు: మెంటార్‌షిప్ ప్రోగ్రాములు, కౌన్సిలింగ్ సెంటర్లు.

90 రోజులు: సమాజ భాగస్వామ్యం, వ్యసన నిరోధక శిబిరాలు.

సమాజానికి సందేశం

డ్రగ్స్, మద్యం, బెట్టింగ్ – యువతను నాశనం చేసే మాయ.

మంచి గురువు, మంచి గ్రంథం, మంచి తల్లిదండ్రులు – ఇవే భవిష్యత్తుకు దిక్సూచి.

గురువు చూపిన మార్గమే దేశాన్ని నిర్మించే మార్గం.

చిన్ననాటి గురువులు ప్రఖ్యాత అధ్యాపకుడు శాంతకుమార్ గారు, ప్రస్తుత కాలంలో ప్రొఫెసర్ గౌరిశెట్టి శంకర్ లింగం గారు వంటి ఆదర్శప్రాయులు తమ జీవన విధానంతో, బోధనతో, విలువలతో సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారు.

అందుకే – "గురువులు వెలుగులు నింపే దీపాలు. వారిని వందించడం అంటే దేశాన్ని వందించడం."

# నేడు ఉపాధ్యాయ దినోత్సవం.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5

విజయవాడలోని ఏ1 కన్వెన్షన్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు బోధనలో బెస్ట్ ప్రాక్టీసెస్ విధానాలను ఎగ్జిబిట్ చేసిన విద్యాశాఖ.. పరిశీలించిన ముఖ్యమంత్రి. ఇంటర్ చదువుతున్నప్పుడే పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా విద్యార్థులను సిద్ధం చేయాలని మంత్రి లోకేష్‌కు సీఎం సూచన. హాస్టళ్లతో విద్యా శాఖ సమన్వయం చేసుకుంటూ విద్యార్థులను పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేయాలని ఆదేశం. ఇటీవల ఐఐటీలకు వెళ్లిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తనను కలిశారన్న ముఖ్యమంత్రి. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు పేరెన్నికగన్న ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు సాధించేలా తీర్చిదిద్దాలన్న సీఎం. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర యూనివర్శిటీకి నాలుగో ర్యాంక్ రావడం శుభపరిణామమని... ఇలాంటివి మరిన్ని రావాలని ఆకాంక్షించిన ముఖ్యమంత్రి సమావేశంలో పాల్గొన్న మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్, ప్రజా ప్రతినిధులు.

# భవిష్యత్తులో జి.ఎస్.టి 3.0.. నిర్మల ఏం చెప్పారంటే?

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5సామాన్యులపై భారం తగ్గేలా జీఎస్టీ 2.0 తీసుకొచ్చినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇండియా టుడేతో అన్నారు. భవిష్యత్తులో జీఎస్టీ 3.0 కూడా ఉంటుందని హింట్ ఇచ్చారు. దాని ద్వారా ధరల్లో స్థిరత్వం, పారదర్శకత తీసుకురానున్నట్లు వెల్లడించారు. చిరు వ్యాపారుల్లో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ట్యాక్స్ నిబంధనలు రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. వారిపై భారం పడకుండా చూస్తామని నిర్మల వెల్లడించారు.



# రాజకీయానికి బంధుత్వం లేదు!

## "రాజకీయం అత్యంత క్రూరమైనది. కుటుంబాలను కూడా చీల్చేస్తుంది, తోబుట్టువుల్ని శుత్రువుల్ని చేస్తుంది"





హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 5

ఇది అందరికీ తెలిసిన విషయమే. కానీ అలాంటి పరిస్థితులు ఎప్పుడు వస్తాయి ?. కుటుంబంలో ఒకరే తాము పెత్తనం చేయాలని అనుకోవడం, ఇతరులకు న్యాయంగా ఇవ్వాల్సింది ఇవ్వకపోవడం, కుటుంబపెద్ద కూడా నిస్సహాయంగా మారిపోయి.. న్యాయం చేయలేని పరిస్థితుల్లోనూ రాజకీయం అత్యంత క్రూరమైనది..కుటుంబాలను చీల్చేస్తోంది. అదే కుటుంబం అంతా ఒక మాట మీద ఉండి.. ఎవరి బాధ్యతలు, ఎవరి అధికారాలు.. ఎవరి ఆస్తులు వారి సవ్యంగా నిర్వహించుకుంటే సమస్యలు రావు. ఎక్కడైనా తమపై వివక్ష చూపిస్తున్నారని ఇతరులు అనుకుంటారో అప్పుడే రాజకీయం పెనుభూతంగా మారడం ప్రారంభమవుతుంది. చివరికి అది కుటుంబాలను చీల్చేస్తుంది. తోబుట్టువుల మధ్య శత్రుత్వాన్ని పెంచుకుంది. ఇప్పుడు ఏపీ, తెలంగాణలో అదే జరుగుతోంది. రెండు రాజకీయ కుటుంబాలు చీలికలు, పేలికలు అయి తాము సృష్టించిన రాజకీయ వ్యూహాల్లోనే నలిగిపోతున్నారు.

రెండు ప్రాంతీయ పార్టీల కుటుంబాల్లో చిచ్చు

ఇప్పుడు అంతా కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న రాజకీయం గురించే చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేసేలా వ్యవహరిస్తున్న కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో ఆ కుటుంబం రెండుగా చీలిపోయినట్లు అయింది. తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీని పెట్టిన దగ్గర నుంచి పదేళ్ల పాటు నిరాటంకంగా తెలంగాణను పరిపాలిన వరకూ కేసీఆర్ మాటకు ఎదురు లేకుండా పోయింది. కానీ ఇప్పుడు ఆయన కళ్ల ముందే కుటుంబం చీలిపోయింది. నాకు న్యాయమేదీ నాన్నా అని కవిత దీనంగా అడుగుతూంటే కేసీఆర్ ఏమీ చెప్పలేకపోతున్నారు. అలా అడిగినందుకు కవితను సస్పెండ్ చేయాల్సి వచ్చింది. కవిత పార్టీని ధిక్కరించినందుకు హరీష్ రావు, సంతోష్ రావులపై ఆరోపణలు చేసినందుకు సస్పెండ్ చేశారు. కానీ ఆమె అలా ఎందుకు చెప్పాల్సిన వచ్చింది ?. తనను దారుణంగా అవమానించి రాజకీయంగా నష్టం చేసి.. పూర్తిగా ఇంటికే పరిమితం చేసే కుట్రలు జరిగాయి కాబట్టే ఆమె బయటకు వచ్చి చెప్పాల్సిన వచ్చింది. నిజంగా కవితను రాజకీయాల నుంచి విరమించుకోవాలని చెప్పాలని అనుకుంటే కేసీఆర్ చెప్పలేరా ?. చెప్పలేకపోతే ఖచ్చితంగా ఆయన పార్టీపై, కుటుంబంపై పట్టు కోల్పోయినట్లే అవుతుంది. ఇప్పుడు అదే జరిగింది. కవిత రాజకీయ ఆకాంక్షలు, కవితను వద్దనే ఇతరుల మధ్య ఆయన నలిగిపోయారు. ఎవరికీ సర్ది చెప్పలేకపోయారు. కానీ కవితను మాత్రం సమర్థించలేకపోయారు.

ఫలితంగా కవిత తన దారి తాను చూసుకోవాలని నిర్ణయించుకున్నారు. దానికి తగ్గ పరిణామాలు వేగంగా జరిగిపోయాయి. ఇది ఆరంభం మాత్రమే. కానీ కవిత పేల్చింది డైనమేట్. బీఆర్ఎస్ పార్టీలో ఎంత మేర పగుళ్లు వచ్చాయో అంచనా వేయడం కష్టం. హరీష్ రావు, సంతోష్ రావుపై ఇప్పటి వరకూ పార్టీలో ఉన్న అంతర్గత అసంతృప్తి బయటకు వచ్చింది. కవితతో వెళ్లకపోయినా చాలా మంది ఈ ఇద్దరి నేతలపై నమ్మకం ఉంచుకునే అవకాశం ఉండదు. ఎలా చూసినా వీరిద్దరు ఇప్పుడు అగ్నిపరీక్షను ఎదుర్కొంటారు. ఎలాంటిదంటే.. ఏం చేసినా కేసీఆర్ పై కుట్ర చేస్తున్నారా అన్న అనుమానాలు వచ్చేలా శల్యపరీక్ష జరుగుతుంది. దాన్ని వారు తట్టుకోవడం అంత తేలిక కాదు.

కవిత నిర్ణయానికి కారణం వివక్ష

కవిత ఇంతటి నిర్ణయం తీసుకోవడానికి కారణం కుటుంబంలో.. పార్టీలో ఆమెపై జరిగిన వివక్ష. తనకు జరిగిన అవమానాలను చెప్పుకోలేనని కవిత అన్నారు. కచ్చితంగా ఇలాంటి వివక్షే తెగదెంపులకు కారణం అవుతుంది. కల్వకుంట్ల కుటుంబంలో అదే జరిగింది. ఇలాంటివి జరగకపోతే.. అంతా సాఫీగా సాగిపోతుంది. కుటుంబ పెద్ద కొంత మందికి ప్రాధాన్యత ఇచ్చి.. మరికొంత మందికి తక్కువ ప్రాధాన్యత ఇస్తే .. తక్కువ ప్రాధాన్యత ఇచ్చిన వారికి ఎక్కువ కోపం వస్తుంది. సొంత తండ్రిని కలవడానికి వేరే వాళ్లు ఆంక్షలు పెడితే కవితకు ఎలా ఉంటుంది?. తన తండ్రి తనను కాకుండా తనపై కుట్రలు చేశారని అనుమానిస్తున్న వారిని ప్రోత్సహిస్తూంటే ఏ కుమార్తెకైనా ఎలా ఉంటుంది..?. కవితకూ అదే అసంతృప్తి . అందుకే తిరుగుబాటు ప్రకటించారు. ఆమె పార్టీ పెడతారా.. వేరే పార్టీలో చేరుతారా అన్న సంగతి తర్వాత కానీ.. రాజకీయం వల్లనే ఆమెను కుటుంబం దూరం పెట్టింది.. కుటుంబాన్ని ఆమె దూరం చేసుకుంది. ఒక్క సారి సొంత రాజకీయం ప్రారంభిస్తే.. ఇక ఏ హద్దులూ ఉండవు. ఖచ్చితంగా ఇదే పరిస్థితి మరో పవర్ ఫుల్ పొలిటికల్ ఫ్యామిలీగా భావించి వైఎస్ కుటుంబంలో ఇంతకు ముందు జరిగింది. ఇక్కడ కూడా.. వివక్ష, అన్యాయం చేయడం వల్లనే ఆ కుటుంబం చీలిపోయింది. కుటుంబ పెద్ద, నాయకుడు స్వార్థపూరితంగా వ్యవహరించడం వల్లే వైఎస్ కుటుంబం చీలిక పేలికలు అయింది. అయితే ఇక్కడ కూడా అంతర్గతంగా రాజకీయానిదే కీలక పాత్ర. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైఎస్ కుటుంబం ఏకతాటిపైన ఉండేది. మొత్తం అయనే డిసైడ్ చేసేవారు. ఎవరికి ఏ పదవి ఇవ్వాలి, ఎవరురాజకీయాల్లో ఉండాలి.. ఎవరు తెర వెనుక ఉండాలన్నది ఆయన నిర్ణయం. ఖచ్చితంగా పాటించాల్సిందే. అయితే ఇచ్చే పాత్రల్లో అందర్నీ సంతృప్తి పరిచేవారు. అందుకే అందరూ ఆహా..ఒహో అనేవారు. ఆయన తదనంతరం.. ఆయన కుమారుడు జగన్ రెడ్డి కుటుంబ బాధ్యతలు తీసుకున్నారు. కానీ వైఎస్ చూపించిన నాయకత్వ లక్షణాల్లో, కుటుంబ పెద్ద బాధ్యతల్లో ఒక్కటంటే ఒక్క శాతం కూడా చూపించలేదు. పైగా అత్యంత స్వార్థపూరిత మనస్థత్వాన్ని చూపించారు. ఫలితంగా ఇప్పుడు వైఎస్ కుటుంబ చిన్నాభిన్నమైపోయింది. చివరికి హత్యలు కూడా చేసుకున్నారు. వైఎస్ వివేకానందరెడ్డిని సమీప బంధువులే అత్యంత కిరాతకంగా చంపేసి.. ఆయన కుమార్తె రాకుండానే అంత్యక్రియలు చేసేయాలని చూసి దొరికిపోయారు. ఆ కేసులు ఏమయ్యాయన్న సంగతి పక్కన పెడితే.. ఇప్పుడు ఆ కుటుంబం రోడ్డున పడి కత్తులు దూసుకుంటోంది.

వైఎస్ కుటుంబాన్ని చింపిన విస్తరి చేసిన జగన్

వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన రోజు అని జగన్.. నివాళి అర్పించడానికి పులివెందులకు వెళ్లారు. అక్కడ ఆయన తల్లిని ఏ మాత్రం ఆదరించని వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ వీడియో చూసి రాజకీయం ఇంత రాక్షసంగా ఉంటుందా అని అనుకున్నారు. ఎందుకంటే తల్లిని రాజకీయాల్లోకి తెచ్చింది జగన్. తండ్రి చనిపోవడంతో ఆ సానుభూతిని గరిష్టంగా వాడుకోవడానికి తల్లిని గౌరవాధ్యక్షురాలిగా పార్టీని పెట్టారు. ఆమెను ఎమ్మెల్యేను చేసి అసెంబ్లీలో నానా మాటలనిపించారు. తర్వాత గెలిచే చాన్స్ లేని విశాఖ నుంచి పోటీ చేయించి పడిపోయేలా చేశారు. నిజంగా తల్లిని పార్లమెంట్ కు పంపాలని అనుకుంటే కడప నుంచే పోటీ చేయించేవారు. కానీ ఆ సీటును అవినాష్ రెడ్డికి ఇచ్చి విజయమ్మను ఓడిపోయే సీటులో నిలబెట్టారు. ఆ తర్వాత చెల్లి షర్మిలను వదిలి పెట్టలేదు. నిజానికి షర్మిల రాజకీయ ప్రాధాన్యం కోరుకోలేదు. తండ్రికి ఇచ్చిన మాట ప్రకారం ఆస్తులను మాత్రమే పంచమని కోరారు. కానీ అక్కడ ధన దాహంతో జగన్ మోసం చేయడంతో షర్మిలకు మరో దారి లేక రాజకీయాల్లోకి వచ్చారు. దిగిన తర్వాత ఇక చలి ఎందుకని ఏపీలోకి వచ్చేశారు. కుమారుడు చేసిన అవమానాలను తట్టుకోలేని విజయమ్మ ఇప్పుడు కుమార్తె వద్దనే ఉంటున్నారు. వారు రాజకీయాలు చేస్తున్నారని చెప్పి .. గతంలో రాసిచ్చిన ఆస్తుల్ని కూడా ఎన్సీఎల్టీకి వెళ్లి మళ్లీ తనకే వచ్చేలా చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఆస్తుల్ని లాగేసుకున్నందుకు ఆయన పార్టీ చేసుకున్నారు. అలాంటి వ్యక్తి కుటుంబ పెద్దగా ఉంటే.. రాజకీయం ఇంకా ఎంత రాక్షసంగా మారుతుందో చెప్పాల్సిన పని లేదు. విజయమ్మ, షర్మిలకు ఎదురైన అనుభవాలే సాక్ష్యాలు ఉంటాయి.

షర్మిల , కవిత వివక్షపై పోరాటం !

తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఈ రెండు పవర్ ఫుల్ ఫ్యామిలీల్లో మహిళా కుటుంబసభ్యులపై చూపించిన వివక్ష కారణంగానే రాజకీయాలు మలుపులు తిప్పాయి. అటు షర్మిల .. ఇటు కవిత ఇద్దరితో చాలా మంది పోలికలు పెట్టి చూస్తున్నారు. ఇద్దరు ఎదుర్కొన్న వివక్షలు సమానమే. ఇద్దరూ సొంత రాజకీయాలు చేసుకుంటున్నారు. సోషల్ మీడియాలో.. ఇంకా చాలా సిమిలారిటీస్ వెతికి చెబుతున్నారు నెటిజన్లు. ఇద్దరి భర్తల పేర్లు యాధృచ్చికంగా అనిల్ కుమార్ . అదే సమయంలో ఇద్దరూ చెబుతున్న కారణాలు కూడా ఒకటే. తమ పార్టీ అధినేత ఇతరుల చేతుల్లో బందీ అయ్యారని అంటున్నారు. కేసీఆర్ ..హరీష్, సంతోష్ రావు వంటి వారి చేతుల్లో బందీ అయ్యారని..

జగన్ మోహన్ రెడ్డి తన భార్య భారతీరెడ్డి, ఆమె బంధువుల చేతుల్లో బందీలయ్యారని అందుకే తో రక్తసంబంధీకులకు అన్యాయం చేస్తున్నారని అంటున్నారు. ఇందులో నిజం ఎంత ఉందో కానీ.. ఇద్దరి పై కుటుంబాల్లో, రాజకీయాల్లో చూపించిన వివక్ష మాత్రమే ఈ పరిణామాలకు కారణం.

స్వార్థపూరిత నాయకత్వాలతో పార్టీలు మనుగడ సాగించలేవు !

రాజకీయాల్లో ఉన్నప్పుడు బ్యాలెన్సింగ్ చాలా ముఖ్యం. ప్రాంతీయ పార్టీలు అంటే.. సహజంగానే కుటుంబ పార్టీలు, వ్యక్తి ఆకర్షణ మీద నడిచే పార్టీలు. ఆ పార్టీల్లో పెద్ద ఎప్పుడూ వివక్ష చూపించకూడదు.. కనీసం చూపించనట్లుగా నమ్మించాలి. ఎవరి సామర్థ్యం మేరకు వారిని ప్రోత్సహించాలి. అంతేకానీ ఒకరికి అన్యాయం జరుగుతుందనే భావన ఎవరికైనా వస్తే.. అది రాచపుండుగా మారుతుంది. కలసి మెలిసి ఉన్న కుటుంబాలు ఇలా విడిపోయిన ఘటనలు.. కేవలం కేసీఆర్, వైఎస్ కుటుంబాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా చాలా కుటుంబాల్లో ఉన్నాయి. బీజేపీలో తిరుగులేని నేతగా ఎదుగుతారని అనుకున్న ప్రమోద్ మహాజన్‌ను ఆయన సోదరుడే కాల్చి చంపేశారు. చరిత్రలోకి చూస్తే.. గాంధీ కుటుంబంలో – సంజయ్ గాంధీ కుటుంబం ఇప్పటికీ వేరే పార్టీలో ఉంది. శరద్ పవార్ కుటుంబం కూడా చీలిపోయింది. ఇలాంటి ఉదాహరణలు మన దేశ రాజకీయాల్లో చాలా కనిపిస్తాయి. అందుకే రాజకీయానికి బంధుత్వం ఉండదు. కుటుంబంలో చిచ్చు రేగకుండా చూసుకోవాల్సిన బాధ్యత.. ఆ పార్టీ .. కుటుంబ పెద్దలదే. ఆ బాధ్యతలో వారు ఏ మాత్రం విఫలమైనా.. క్రాక్ మొదట్లో చిన్నగానే ఉంటుంది. కానీ రాను రాను అది.. కాళేశ్వరం బ్యారేజీకి పడినంత పెద్దది అవుతుంది. అప్పుడు రిపేర్ కూడా సాధ్యం కాదు. బ్యారేజీ మొత్తం కూల్చేసి మళ్లీ కట్టుకోవాల్సి వస్తుంది. కానీ కుటుంబాల్లో అలాంటి చాన్స్ ఉండదు. కుటుంబాలు కూలిపోయే మళ్లీ కట్టుకునే ఆప్షన్ ఉండదు. అందుకే రాజకీయనేతలు.. ముఖ్యంగా కుటుంబాలను .. ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపై నడిపించాల్సిన వారు.. ఎంతో తెలివిగా నిర్వహించాల్సి ఉంటుంది. లేకపోతే సర్వం కోల్పోతారు.. మానసిక శాంతితో సహా. ఇప్పుడు అదే కళ్ల ముందు కనిపిస్తోంది.